మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :289 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 20-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



# అన్నదాతలకు శుభవార్త

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.3 లక్షల కోట్లు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..

### ఏ రంగానికి ఎంత బడ్జెట్?

**రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు**

**జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు**

**20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్**

**హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు**

**ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు**

**రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.**

**వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు**

**రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు**

**సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం**

**ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు**

**త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ**

**గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**

**నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం**

**ఆనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు**

**రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం**

**25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ**

**క్రీడలు రూ.465 కోట్లు**

**అడవులు %-% పర్యావరణం రూ.1023 కోట్లు**

**దేవదాయ శాఖ రూ.190 కోట్లు**

**హోంశాఖ రూ.10,188 కోట్లు**

**చేనేత రూ.371 కోట్లు**

**మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు**

**పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు**

**ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు**

**విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు**

**వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు**

**మున్సిపల్ %-% పట్టణాభివృద్ధి 17,677 కోట్లు**

**నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు**

**రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు**

**పర్యాటక శాఖ రూ.775 కోట్లు**

**ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు**

**ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు**

**బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు**

**మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు**

**పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు**

**పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు**

**విద్యాశాఖ రూ.23,108 కోట్లు**

## ఇండియా తీసేసి.. భారత్ పెట్టండి! కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



రాజ్యాంగాన్ని సవరించి, ఇండియా అనే పదాన్ని "భారత్" లేదా "హిందూస్థాన్"తో భర్తీ చేయాలన్న అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని వెంటనే పాటించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ విషయంపై పిటిషనర్ తమ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి జస్టిస్ సచిన్ దత్తా కూడా అనుమతి ఇచ్చారు. 2020లో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని సమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ఎటువంటి చర్య తీసుకోలేదని పిటిషన్‌లో ఆరోపించారు. పేరు మార్పు కోసం అనేక అభ్యర్థనలు వచ్చినా ప్రభుత్వాలు విస్మరించాయని పిటిషనర్ తరఫున న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదనే పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని సవరించాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున న్యాయవాది కోర్టును కోరారు. ఇండియా అనే పేరు వలస వారసత్వం అని, ఇది దేశ నాగరికత నైతికతను పూర్తిగా సూచించదని, అయితే భారత్ దాని సాంస్కృతిక, చారిత్రక గుర్తింపులో లోతుగా పాతుకుపోయిందని కోర్టుకు తెలిపారు. నవంబర్ 15, 1948న రాజ్యాంగ సభలో జరిగిన చర్చల సందర్భంగా, దేశాన్ని 'భారత్' లేదా 'హిందూస్థాన్'గా పేరు మార్చడంపై విస్తృతమైన చర్చలు జరిగాయని పిటిషనర్ హైలైట్ చేశారు. అయితే, రాజ్యాంగ తుది వెర్షన్ రెండు పేర్లను అలాగే ఉంచింది, ఈ విషయం పరిష్కారం కాకుండా వదిలివేసింది. "భారత్ అనేది మన దేశపు ఏకైక పేరు అని నిర్ధారించడం ద్వారా ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ పెట్టాలని పిటిషనర్ కోర్టును కోరారు. 2020లో సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్రం పాటించేలా చూడాలని విన్నవించుకున్నారు. పిటిషన్ నమహా తరపు సీనియర్ న్యాయవాది సంజీవ్ సాగర్ వాదలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు.. ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ అని పెట్టాల్సిందిగా సుప్రీం తీర్పును అనుసరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే ఎస్సీ వర్గీకరణ..

హైదరాబాద్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గీకరణ.. మాదిగల న్యాయమైన హక్కు అని తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో వర్గీకరణ కోసం అధ్యయనం చేశామని అన్నారు. ఇవాళ(బుధవారం) ఎస్సీ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసినందుకు కాంగ్రెస్, రాహుల్ గాంధీలను మాదిగలు అభినందించాలని చెప్పారు. భవిష్యత్‌లో న్యాయపరమైన చిక్కులు రాకుండా.. వన్‌మెన్ కమిషన్ వేశామని గుర్తుచేశారు. 199 పేజీలతో ఓ నివేదికను కమిషన్ ఇచ్చిందని అన్నారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించారని తెలిపారు. వర్గీకరణ..ఎవరికీ వ్యతిరేకం కాదు.. మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.జెడ్పీటిషన్ నుంచి సీఎం వరకు.. మాదిగలు అభిమానించారు.. ఆదరించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో వర్గీకరణపై తాను అసెంబ్లీలో ప్రశ్నిస్తే.. తనను సభ నుంచి బయటకు పంపించారని గుర్తుచేశారు. వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలంగా తమ ప్రభుత్వం వాదన వినిపించడంతోనే సాధ్యమైందని ఉద్ఘాటించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తనకు మంచి మిత్రుడని..ఆయన అంటే తనకు ఎంతో అభిమానమని తెలిపారు. మంద కృష్ణకు తనపై కంటే కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలపై అభిమానం పెంచుకున్నారని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ వర్గీకరణ జరగలేదు.. మందకృష్ణ ఈ విషయం

2లో



## తొండ ముదిరితే ఊసరవెల్లి.. ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి: కేటీఆర్..



హైదరాబాద్: తెలంగాణ బడ్జెట్-2025పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదని, ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్ అంటూ ఆరోపించారు. తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతుందని, ఊసరవెల్లి ముదిరితే సీఎం రేవంత్ రెడ్డి అవుతారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కార్ అందమే సక్కగా లేదని, కానీ అందాల పోటీలు పెట్టేందుకు సిద్ధమవుతోందంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ..''రేవంత్ రెడ్డీ.. రంకెలు వేయడం కాదు బడ్జెట్ అంకెలు ఎటు పోయాయ్. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పోతోంది. పరిపాలన చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్. ఈ బడ్జెట్?లో ఆరు గ్యారంటీలు గోవిందా. వాటికి పాతర వేశారు. మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీలను బడ్జెట్?లో ప్రస్తావించలేదు. తులం బంగారానికీ దిక్కు లేదు. చేనేతకు బీఆర్ఎస్ హయాంలో రూ.1,200 కోట్లు కేటాయించాం. కానీ ఇవాళ చేనేత కార్మికులను రూ.300 కోట్లు పరిమితం చేశారు. ఆటో కార్మికుల గురించి ప్రస్తావనే లేదు. యాదవ సోదరుల ప్రసక్తే లేదు. వైన్స్ షాపుల్లో 25 శాతం రిజర్వేషన్ గౌడన్నలకు ఇస్తామని హామీ ఇచ్చారు. అదీ కనిపించడం లేదు. చివరికి దళిత సోదరులనూ మోసం చేశారు. నిరుద్యోగులకు ఒక్క హామీ ఇవ్వలేదు. ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, కానీ నియామక పత్రాలు ఇచ్చింది మాత్రం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి గురించి ఒక్క మాటా లేదు. విద్యా భరోసా గురించీ ప్రస్తావన

2లో

## తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి భట్టి



హైదరాబాద్, మార్చి 19: 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు

2లో

# రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే ఎస్సీ వర్గీకరణ..

గుర్తించుకోవాలని అన్నారు. వర్గీకరణ తేల్చేవరకు కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మాదిగ బిడ్డను ఓయూకు, బాసర ఐఐటీకి వీసీలుగా తాము నియమించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఏది ఏమైనా సరే అనే తమ ప్రభుత్వం వర్గీకరణ చేసిందని చెప్పారు. అవకాశం వచ్చిన దానిని మీరు ఉపయోగించుకోండి. పది మందికి సహాయం చేసేలా పనిచేయాలని సూచించారు. అప్పుడే మరో పదిమందికి అవకాశాలు వస్తాయన్నారు. తాను సీఎంగా ఉన్నంత వరకు మీవాడే ఉన్నారనుకోవాలని చెప్పారు. తాను కేవలం పేరు మాత్రమే కోరుకుంటానని తెలిపారు. ఈ ప్రభుత్వం మీదే.. మీ సంక్షేమం, అభివృద్ధికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించండి.. ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. రాహుల్‌గాంధీ కోసం ఒక భారీ బహిరంగ సభ పెట్టాలని కోరారు. విజయోత్సవ సభ పెట్టండి..అభినందనలు చెప్పాలని అన్నారు. గాంధీ కుటుంబం మీ నుంచి కోరుకునేది అభినందనలు మాత్రమేనని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి భట్టి


పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా . సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రిజర్వేషన్ కమిటీ చైర్మన్ లు,పొన్నం ప్రభాకర్,దామోదర రాజనర్సింహ,మైనారిటీ నాయకులు షబీర్ అలీ,ఫాయిమ్ ఖురేషి చిత్రపటాలకు చిత్ర పటానికి శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.ముందుగా చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషనల్లో దేశానికి తెలంగాణ ఆదర్శం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు,ఎస్సీకి వర్గీకరణ చారిత్రాత్మకమని, సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు .దేశంలోనే తొలిసారిగా తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారు కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.నేటి నుంచి నియోజకవర్గ పరిధిలో ఘనంగా సంబరాలు జరుపుకోవాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని,సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అన్నారు.బీసీ కుల గణన ఒక సాహసోపేత నిర్ణయం అని,త్రికరణ శుద్ధిగా లెక్క తేల్చిన ఘనత మన తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని,వందేళ్లలో జరగనిది తెలంగాణ రాష్ట్రంలో 100 శాతం సరైన లెక్కలు తేల్చారని అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,మహిపల్ యాదవ్,విరేశం గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,నరందేర్ గౌడ్,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి శంబశివరావు,సుదర్శన్,డివిజన్ అధ్యక్షులు అలీ,జహంగీర్,భరత్ గౌడ్,రేణుక,బాష్పక యాదగిరి,మరేళ్ల శ్రీనివాస్,డిసిసి ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్,విజయభాస్కర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్,పట్వారీ శశిధర్,సౌందర్య రాజన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్, ఓబీసీ నాయకులు హరికిషన్,రామచందర్, కంకారెడ్డి,సాయన్న,వెంకట్ నారాయణ, నర్సింగ్ రావు,దుర్గేష్,రాజా రెడ్డి,నవీన్ రెడ్డి,యాదయ్య గౌడ్,కార్తిక్ గౌడ్,ప్రణయ్ గౌడ్,సత్య రెడ్డి,కృష్ణ గౌడ్,నర్సింహ గౌడ్,హరనాథ్ గౌడ్,పరుశురాములు,యకయ్య,కుమార్ యాదవ్,యాదగిరి,మైనారిటీచైర్మన్అజీమ్,నాయకులుఆయాజా?న్,హనీఫ్,సయ్యద్ బాబా,గఫర్, ముజీబ్,ముక్రం, జావేద్,యూసుఫ్,మౌలానా,నజీర్,సాజిద్,పాషా,అశోక్,రాంబాబు,హరి,శ్రీను,నవీన్,పద్మరావు,లక్ష్మణ్,మల్లేష్,కృష్ణప్రసాద్ ముదిరాజ్, మల్లేష్, మహేష్,రాజేష్,మహిళలు కల్పన ఏకాంత్ గౌడ్,నళిని, ప్రియదర్శిని, పార్వతి,రాజలక్ష్మి, జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 21 న తిరుమలగిరి తైబజారు,గొర్రెల-మేకల సంతలు బహిరంగ వేలం - కమిషనర్ యాదగిరి



నాగారం,నమస్తే హైదరాబాద్ :(మార్చి19) మార్చి 21న తిరుమలగిరి పురపాలక సంఘ పరిధిలోని తైబజారు, గొర్రెల మేకల సంత వేలం నిర్వహించబడునని పురపాలక సంఘ కమిషనర్ యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ తిరమలగిరి పురపాలక సంఘ పరిధిలో గల మేకల సంత మరియు తైబజారు 2025-26 సంవత్సరమునకు వసూలు చేసుకొను హక్కును పొందుటకై 5వేల రూ.డిపాజిట్ చెల్లించి రశీదును ఈనెల 20 వ తారీకు సాయంత్రం 5 గంటల వరకు పురపాలక సంఘ కార్యాలయం నందు సమర్పించాలని కమిషనర్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. తేది 21 ఉదయం11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం పాట నిర్వహించబడుతుందని తెలిపారు.బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచినవారు 5 వేల రూపాయలు చెల్లించి వేలం పాట యందు పాల్గొనాలని తెలిపారు. తైబజారుకు 2లక్షల రూపాయలు,మేకల సంతకు 3 లక్షలు రూపాయల డిపాజిట్లు బహిరంగ వేలం పాటకు ముందు సమర్పించాలని తెలిపారు.వేలం పాటలో పాల్గొనేవారికి పురపాలక సంఘంమునకు ఎటువంటి బకాయి ఉండరాదన్నారు.హెచ్చురేటు దారుడు మొత్తం పాటలో సగం వంతు సొమ్మును పాట ముగిసిన వెంటనే చెల్లించాలని, మిగతా సగ భాగం రెండు నెలలలో ఒకే ఒక్క వాయిదాలో 1వ తారీఖున చెల్లించాల్సి వుంటుందని అలా చెల్లించని యెడల నూటికి 2 రూపాయల చొప్పున పెనాల్టీ 15వ తారీఖు వరకు విధించబడునని తెలిపారు.ఆ తరువాత కూడా చెల్లించని యెడల వారి యొక్క టెండరు రద్దు చేసి తిరిగి టెండరుకు పిలువబడునన్నారు.టెండరు సొమ్మును జమానత్ హామి పత్రము వ్రాయించి తన స్వంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలన్నారు.పాటదారుడు వేలం షరతులకు ఆగీకరించి మొత్తం సొమ్మును 2 శాతం విలువ గల స్టాంపు పై వ్రాసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు.వేలం నిలిపివేయుటకు వేలం షరతులు ఎప్పటికప్పుడు మార్చుటకు మరియు పాట రద్దుచేసి తిరిగి బహిరంగ వేలం పాట పిలుచుటకు అన్ని అధికారములు కమీషనర్, పురపాలక సంఘం తిరుమలగిరి వారికి కలదని తెలిపారు.మార్చి31 నుండి కాల పరిమితి వర్తిస్తుందని అన్నారు.

# తొండ ముదిరితే ఊసరవెల్లి.. ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి: కేటీఆర్..

లేదు. గురుకుల పాఠశాలల్లో పిల్లల చనిపోతే పట్టించుకోలేదు. హైదరాబాద్ మహానగరం పెండింగ్ నగరంగా మారిపోయింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పేక మేడలా కుప్ప కూల్చారు. ఎన్ని సున్నాలు ఉంటాయో తెలియదు కానీ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని అంటున్నారు. కరోనా కంటే డేంజర్ కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది తెలంగాణ ప్రజల బడ్జెట్ కాదు.. కాంగ్రెస్ వికాస్ బడ్జెట్. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే కరెంట్ ఉండదు. ప్రజల సొత్తును కాంగ్రెస్ కార్యకర్తలకు పంచితే ఊరుకోం. వారికి రూ.6వేల కోట్లు పప్పు, బెల్లం మాదిరి పంచిపెట్టబోతున్నారు. తెలంగాణలో పంటలు ఎండుతుంటే.. హైదరాబాద్‌లో అందాల పోటీలు అవసరమా?" అని ప్రశ్నించారు.

# దివ్యాంగ బాలునికి ట్రై సైకిల్ అందజేత



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 19:

తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన నిరుపేద దివ్యాంగ బాలుడు మధు తమ అమ్మమ్మ దగ్గర ఉంటూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువు కొనుటకు రోజు గ్రామం నుండి పాఠశాలకి పాకుతూ ఇబ్బంది పడుతున్నా మధు గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహారావుకు దివ్యాంగ బాలునికి ట్రై సైకిల్ అందజేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహారావు బుధవారం గొట్టిపర్తి గ్రామంలో దివ్యాంగుడు మధు కు తన ఇంటి వద్ద మహిళా, శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ సిబ్బంది ట్రైసైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు మధు మాట్లాడుతూ తన బాధను గుర్తించి వెంటనే ట్రైసైకిల్ అందజేసినందుకు జిల్లా కలెక్టర్ వరకు కృతజ్ఞతలు తెలిపాడు.

# రైతుల పక్షాన కోట్లాడుదాం !

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండల కేంద్రంలోని ఈరోజు రైతుల పక్షాన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున మండల వ్యాప్తంగా భారీ ఎత్తున రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చిన, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎండిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రండి చలో దేవరుప్పుల ప్రధాన చౌరస్తాలో రైతుల కోసం పోరాడుదాం. రైతన్న కోసం మేము అండగా ఉంటాం బి ఆర్ఎస్ పార్టీ నాయకులారా,కార్యకర్తలారా, కదలిరండిఅని పిలుపునిచ్చారు



# తాటి చెట్టు పైనుండి కిందపడిన నాయకపు అంజయ్య



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన నాయకపు అంజయ్య 53 సంవత్సరాలు రోజువారీగా తాటి చెట్టు ఎక్కుతుండగా బుధవారం ప్రమాదవశాత్తుగా కాలుజారి కింద పడడంతో అతనికి మెడ నరాలకు బలమైన గాయం తగలడంతో అతనిని అంబులెన్స్ లో జనగాం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లిన 108 సిబ్బంది ఈఎంటి బిల్లా రాజిరెడ్డి, పైలెట్ నరేష్ కుమార్ తరలించినారు.

# ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

హనుమకొండ మార్చి 19 నమస్తే హైదరాబాద్

పోచంపల్లి ఫౌండేషన్ మరియు ఏపీఎల్ హెల్త్ కేర్ వారి ఆర్థిక సాయం తో సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారి నిర్వహణలో మహిళలకు గతంలో ఉచిత శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బుధవారం రోజున ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై కుట్టు మిషన్లు 378 మంది లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ

మహిళల అభ్యున్నతి కోసం, ఆర్థికాభివృద్ధి కోసం కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతోందని అన్నారు

పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతోందని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ తర్వాత వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది, కేసీఆర్ వరంగల్ కి టెక్స్ టైల్స్ పార్కును తీసుకొచ్చారు

మహిళలకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించడానికి నగరంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరిగింది.

ఎన్నికలకు ముందు కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని అనుకున్నాం. కానీ నేడు పంపిణీ చేస్తున్నాం.

మహిళలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటాం.... ఆపదలో ఆదుకుంటాం.

వచ్చే నెల 27వ తేదీన జరిగే బి ఆర్ ఎస్ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలి.

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...

45 రోజుల పాటు మహిళలకు ఉచితంగా భోజనం పెట్టిన ట్రైనింగ్ ఇచ్చాం.

ఒకరి మీద ఆధారపడకుండా మహిళలు వారి కాళ్ల మీద వారు మీద నిలబడాలి.

అధికారంలో లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నాం.

ఈ సర్టిఫికెట్స్ తో టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు పొందవచ్చు.

ఇప్పటి వరకు 6వేల మందికి కుట్టు మిషన్లు అందించాం.. రానున్న రోజుల్లో మరో 3వేల కుట్టు మిషన్లు అందిస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న ఏ ఒక్క పథకానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. టెక్స్ టైల్ పార్క్ ను కాంగ్రెస్ పార్టీ విస్మరించింది.... పెద్దపెద్ద కంపెనీలకు ప్రోత్సాహకలు తగ్గిపోయాయి.మహిళలకు ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు. మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అని అన్నారు





# పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో, బుధవారం దేవరుప్పుల మండలం పెద్ద తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు సుధాకర్ నాయక్ ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నంగా విషయం తెలుసుకున్న పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి సుధాకర్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కోలుకొండ గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన గౌడ గాని సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమండ్ల కుమార్ స్వామి ఇటీవల రోడ్డు ప్రమాద గురికాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పులిగిల్ల రాము నరసయ్య ఇటీవల మృతిచెందగా. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఝాన్సీ రెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి కార్యకర్తకు నాయకులకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని, ఏ కార్యకర్త ఏ నాయకులు అధైర్య పడద్దని తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందు అడుగు వేసి ప్రతి కార్యకర్తకు నాయకులకు భరోసా ఇచ్చారు, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం అండగా ఉంటుందని తెలిపారు, ఎవరు ఏం చేసినా కాంగ్రెస్ పార్టీని ఏం చేయలేరని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, స్థానిక ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.





# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర బడ్జెట్

## విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

## విద్యను ప్రైవేటు పరం చేసేందుకు ఈ తరహా బడ్జెట్

## ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 19: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకుండా కేవలం మొక్కుబడిగా 7.5% నిధులు కేటాయించడం అంటే విద్యను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. బుధవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన 7.5% నిధులు ఉద్యోగుల జీతాలకు మాత్రమే కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15% నిధులు కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని డబ్బాలు కొట్టుకునే ప్రభుత్వం నిధులు లేకుండా అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందని ప్రశ్నించారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా, పెంచిన కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా, నాణ్యమైన ఆహారాన్ని సంక్షేమ హాస్టల్లో అందించకుండా విద్యాభివృద్ధి ఏ విధంగా జరుగుతుందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం చేయడానికి మాత్రమే ఈ రాష్ట్ర బడ్జెట్ ఉంటుందే గాని విద్యార్థులకు పురోగభివృద్ధి దిశగా ఉండదన్నారు. పేద విద్యార్థులకు అండగా ఉంటాం, పేదలకు అండగా ఉంటాం అంటూ గొప్పలు చెప్పుకోవడమే కాదని ఆచరణలో చూపించాలన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థి సంఘాలతో చర్చించి విద్యారంగానికి అవసరమైన బడ్జెట్ను కేటాయించి, విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

## సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల చిత్రపటాలకు పాలభిషేకం చేసి,స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ అవకాశాలను కల్పించి, తీసుకొచ్చిన బిల్లు చరిత్రాత్మక నిర్ణయం అని ,కాంగ్రెస్ పార్టీ బీసీలకు కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ నిలబెట్టుకుందని,సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి బీసీల జనాభా 56% శాతంగా తేల్చారని,ప్రజల సంక్షేమం కొరకు సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో, బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు సజ్జన్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కొంగరి ఉమేష్, సీనియర్ నాయకులు ఉప్పుల సురేష్ బాబు, కాసారపు ధర్మారెడ్డి, ఓడపెల్లి రవి, తోటకూరి పాండు కృష్ణ, భాగాల మాలతీ రెడ్డి, బానోతు రామచంద్రు, ఎండి జాకిర్, ఆవుల సూరంజాన్ రెడ్డి, పారుపల్లి శ్రీను, గుగులోత్ రాజేందర్, గూగులోతు నరేందర్,కొండ మల్లారెడ్డి, కునుసోతు సావిత్రి, ధరవత్ శ్రీను, నునవత్ నర్సింహ, బానోత్ వెంకన్న, భూక్యా యదన్న, బానోత్ శ్రీను, పురుషోత్తం కృష్ణ, ఉప్పునుతుల సురేష్, ఇనుముల నర్సయ్య, ఇనుముల సోమయ్య, బోడ శంకర్, కూకట్ల కొమురయ్య, బానోత్ సోమన్న, ధరవాత్ యాకన్నా, తీగల వెంకన్న, పసునూరి సుధాకర్, నల్ల పవన్ కళ్యాణ్, మాదారపు కృష్ణ, పనుగంటి కిరణ్, బట్ట సందీప్, నల్ల యాదగిరి, దౌపాటి రవి, దౌపాటి నర్సయ్య, ఓడపెల్లి పుల్లయ్య, పల్లపు రవి, లోడంగి అశోక్, మాసంపెల్లి సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ నుంచి ఢిల్లీ బయలుదేరిన ఖాజీపేట బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు

## విరోచిత పోరాటం చేస్తాం, బీసీ బిల్లు సాధిస్తాం :జక్కని సంజయ్ కుమార్



హనుమకొండ మార్చి 19 నమస్తే హైదరాబాద్
పార్లమెంట్లో బీసీ బిల్ ఆమోదింపజేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని చలో ఢిల్లీ కార్యక్రమం లో భాగంగా ఢిల్లీకి తరలివెళ్తున్న బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్తున్న సందర్భంలో హైదరాబాద్ నుంచి రైలు ప్రయాణంలో వెళ్తుండగా కాజీపేట జంక్షన్ వద్ద వరంగల్ జిల్లాకు చెందిన బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసభట్టు మధుసూదన రాజు, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజవెల్లి మనోహర్ ఘనంగా సత్కరించి ఢిల్లీ ప్రయాణం విజయవంతం కావాలని కోరారు.

ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ
బీసీలకు విద్యా రంగంలో, ఉద్యోగ రంగంలో, స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని అమలులోకి తీసుకురావాలని దాని కోసం పార్లమెంట్లో చట్టం చేసి రాష్ట్రపతి చేత 9వ షెడ్యూల్లో చేర్చాల్సిన అవసరం ఉందని ఈ డిమాండ్ సాధన కోసం ఢిల్లీలో పోరాటం చేయడానికి బీసీ ఆజాది ఫెడరేషన్ తరఫున వెళుతున్నామని తెలిపారు, ఈ బిల్ సాధన కోసం రాణానికైన సిద్ధంగా ఉన్నమని, ఈ చారిత్రక పోరులో ఎంతటి పోరాటానికైనా, ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడి మేము ఢిల్లీ ప్రయాణం చేస్తున్నమని తెలిపారు.. కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం

పాలకుర్తి (నమస్తే హైదరాబాద్ ) : తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసిన
పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ అవకాశాలను కల్పించి, తీసుకొచ్చిన బిల్లు చరిత్రాత్మక నిర్ణయం అని ,కాంగ్రెస్ పార్టీ బీసీలకు కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ నిలబెట్టుకుందని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి బీసీల జనాభా 56% శాతం గా తేల్చారని అన్నారు, ప్రజల సంక్షేమం కొరకు సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు, పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారులు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో, బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్యా భాస్కర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, పాలకుర్తి మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వీరంనేని యాకాంతరావు ఒబిసి సెల్ రాష్ట్ర నాయకులు పులి గణేష్, డాక్టర్ మేడారపు సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, ముఖ్య నాయకులు పెనుగొండ రమేష్ పన్నీరు వెంకన్న, చిలువేరు సంపత్,





నల్లమాస రమేష్, గాదెపాక ఎల్లయ్య, గుడ్ల వెంకన్న, ఐలయ్య, నీరటి చంద్రయ్య, చింతం వెంకన్న, భూమండ్ల దండయ్య, చిలువేరు బాలరాజు, బాలసాని యాకయ్య గాయాల రవి, కొత్త ఇంద్రా రెడ్డి, కోల వేణు, గుగులోత్ రవి, సంగి వెంకన్న, శైలేంద్ర శ్రీనివాస్, సోమ శ్రీకాంత్, తాళ్లపల్లి వెంకన్న, గుగులోత్ యాకుబ్ భేటి కుమార్, వీరమల్ల వెంకన్న, పులి నాగరాజు లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు నగదు పురస్కారాలు



కాజిపేట్ మార్చి 19 నమస్తే హైదరాబాద్ దర్గా కాజీపేట లోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిన్ననాటి స్నేహితుల 100 హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ప్రీఫైనల్స్ పరీక్షల్లో ప్రతిభ చూపి 9.5 పాయింట్లు సాధించిన చరణ్ శుభారాత్రి సౌమ్య అనే గురు విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించారు 10వ తరగతి పరీక్షల్లో రాణించాలని ఉద్దేశంతో ముందస్తుగా జరిగే ప్రీ ఫైనాన్స్ లో చక్కగా చదవాలని ఉద్దేశంతో హెచ్ హెచ్ సంస్థ ఈ కార్యక్రమం చేపట్టింది ఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన కూడా సహకరిస్తామని నిర్వాహకులు రాధాకృష్ణ రాజన్, విజయ్ , రవి ప్రసాద్, రామచంద్ర0, రమేష్ తెలిపారు

# చెరువుల సుందరికరణ పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను అభివృద్ధి చేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, %×+ఖూ, ఞణఖీజ% బ్యాంక్ ల వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు,పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట సుందరికరణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,నెక్సస్ సెలెక్ట్ మాల్స్ , %×+ఖూ, ఞణఖీజ% బ్యాంక్ ప్రతినిధుల తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ హైద్రాబాద్ సెంటర్ హెడ్ విషాంత్ దుగ్గల్, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ముంబయి హర్ష బర్ద, %×+ఖూ% ప్రతినిధులు నికిత్ కుమార్, ఈదర ఫణీధ్ర మరియు ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ల, చైతన్య, మాల్స్ ప్రతినిధులు , నాయకులు ,కార్యకర్తలు , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం.

## ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ.

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అన్నారు.
బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ మాట్లాడుతూ " మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం



లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు.
డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు.
న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు.
మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు.
ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు , సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.
ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు.
ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు బండారి సాయి , బోడుప్పల్ అధ్యక్ష కార్యదర్శులు మైసగాళ్ళ శివ , చిన్నింగళ్ళ శ్రీకాంత్ ఏర్పాటు చేయగా
సీనియర్ నాయకులూ బిఅరెస్ బోడుప్పల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ , కాంగ్రెస్ నాయకులూ చెంచాల నర్సింగరావు , తెలంగాణ ఉద్యమనాయకులు ఉప్పరి విజయ్ , చిందు రాజు , దనగాళ్ళ సురేష్ , ఎర్రమైసగారి రాజు, శ్రీకాంత్ , లక్ష్మణ్ , రాజు , శశి ,స్వామి తదితరులు పాల్గొన్నారు .

# చలో జనగామ ఈనెల 21వ తారీఖున జనగామ జిల్లా కేంద్రంలో ఒకరోజు నిరాహార దీక్ష

## కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

## గౌడ సంఘాల సమన్వయ వేదిక ప్రచార కమిటీ కన్వీనర్ తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేస్తానని హామీ ఇచ్చారని అదేవిధంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత మహిళలకు ఉపాధి అవకాశాలు, బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలని పెండింగ్ ఎక్స్గ్రేషియాలు అదేవిధంగా మోటార్ సైకిల్ కల్లుగీత వృత్తిదారులందరికీ గత ప్రభుత్వ హయాంలో తయారు చేసిన శ్రీ శ్రీ కంఠమహేశ్వర సేఫ్టీ మోకులు ఇవ్వాలని ప్రతి జిల్లాలో నీరా కేంద్రాలు ఏర్పాటు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా నందనం గ్రామంలో ఉన్న తాటితీత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని దీక్ష చేయడం జరుగుతుంది రాష్ట్రంలో ఉన్న గౌడ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గౌడ సంఘాల నాయకులు, గౌడ జర్నలిస్టులు, గౌడ ఎంప్లాయిస్ ,గౌడ వ్యాపారస్తులు యువత మహిళ విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా గుండాల మల్లేష్ గౌడ్ గారికి పిలుపునిచ్చారు.

# మృతురాలి కుటుంబానికి టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ

**సోమేశ్వర రావు అంతిమయాత్రలో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

నమస్తే హైదరాబాద్ : :అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబ సభ్యులను టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పరామర్శించారు.ఐనవోలు మండల కేంద్రానికి చెందిన ఎరుకల బుచ్చమ్మ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు బుధవారం మృతురాలి నివాసానికి చేరుకొని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.అదేవిధంగా మండలంలోని పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బొంపెల్లి సోమేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# సుర్రుమంటున్న సూరీడు.. మండిపోతున్న మార్చి..

ఉపరితల ద్రోణి ఒడిశా మధ్య ప్రాంతాల నుంచి దక్షిణ విదర్భ వరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ అంతర్భాగంగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిమీ ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఉపరితల ద్రోణి మరాఠ్వాడ నుంచి దక్షిణ తమిళనాడుపై ఉన్న ఉపరితల ఆవర్తనం వరకు, అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిమీ ఎత్తులో కొనసాగుతోంది. దిగువ ట్రోపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ %ఇ% యానాంలలో ఆగ్నేయ, నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి.వడగాలుల ప్రభావం.. అలాగే బుధవారం రాయలసీమలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలు వ్యవధిలో కర్నూలులో 41 డిగ్రీలు నమోదయ్యాయి. రాయలసీమలోని కర్నూలు, వైఎస్ఆర్ జిల్లా, చిత్తూరు, అనంతపురం.. కోస్తాలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, యానాం(పుదుచ్చేరి), కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరులో వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచిస్తోంది.

# అన్ని వర్గాల ప్రజలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రాష్ట్ర బడ్జెట్ పై స్పందించిన పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



నమస్తే హైదరాబాద్ : :ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పందించారు. నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టిందని,ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదని విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను మూడు లక్షల నాలుగు వేల 965 కోట్ల (3,04,965) రూపాయల భారీ బడ్జెట్ ను ప్రతిపాదించిందని అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 20వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ కోసం బీసీలు గొంతెత్తి డిమాండ్ చేస్తే,అది పక్కన పెట్టి..11,405 కోట్లు మాత్రమే కేటాయించారని,నేతన్నల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని తేలిపోయింది,ఈ బడ్జెట్ లో కేవలం 371 కోట్లు మాత్రమే ప్రతిపాదించారని,కేసీఆర్ సుపరిపాలనలో దసరా,రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా అక్కాచెల్లెళ్లకు చీరలు,దుస్తులను అందజేసేవారు,ఇప్పుడా ప్రస్తావనే లేదని ఆరోపించారు.దేవాదాయ శాఖకు కేవలం 190 కోట్లు మాత్రమే కేటాయించారు,దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని,కేసీఆర్ 10ఏండ్లలో కొత్త జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు,మండలాలు,లంబాడీ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రజలకు సుపరిపాలన అందించారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా కళకళలాడిన తెలంగాణను కాంగ్రెస్ పాలకులు ఎండబెట్టి చోద్యం చూస్తున్నరని అన్నారు.బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికి శుద్ధి చేసిన తాగునీరు ఉచితంగా అందితే,మహిళామణులు నీళ్ల కోసం బిందెలు పట్టుకుని క్యూ కట్టే దుస్థితి తలెత్తింది ఈ ఇందరమ్మ రాజ్యంలో అని మండిపడ్డారు.నీళ్లు లేక పంట పొలాలు,హరితహారం మొక్కలు ఎండిపోయాయని,పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పింఛన్లు చేతికి రాక,పారిశుధ్య, మధ్యాహ్న భోజన కార్మికులు,అంగన్వాడీ, ఆశావర్కర్లు నెలల తరబడి జీతాలు అందక గోస పడ్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదని,మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశలు,ఆకాంక్షలపై నీళ్లు చల్లిందని అన్నారు.

# విద్యారంగ అభివృద్ధిని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు




నమస్తే హైదరాబాద్ : ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నేడు రెండవ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా నెరవేర్చలేకపోయిందని,విద్యారంగానికి కేవలం 7.57% నిధులు మాత్రమే కేటాయించి విద్యార్థులకు ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించిందని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ,ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బుధవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో పి.డి.ఎస్.యు. ముఖ్య కార్యకర్తల సమావేశం బి.బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ,బి.నరసింహారావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ ను తక్షణమే సవరించి యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు ఆమోదించిన తీర్మానాలను చేర్చి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు తీర్మానాలు

యూనివర్సిటీలలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలి.యూజీసీ నూతన ముసాయిదా 2025 ను వెంటనే రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి.ప్రతి యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్లో 1000 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలి. యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి,ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలి. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు అన్నింటినీ రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి.విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేయాలి.పీజీ విద్యార్థులకు నెలకు 4 వేలు, అడ్మిషన్ ఉండి ఎలాంటి ఫెలోషిప్ లేని పీహెచ్.డి. పరిశోధక విద్యార్థులకు లాప్ టాప్ తో పాటు,నెలకు 35 వేల రూపాయల ఫెలోషిప్ ఇవ్వాలి.పెండింగ్ లో ఉన్న యూనివర్సిటీ విద్యార్థుల మెస్,స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి. ఉస్మానియా యూనివర్సిటీలో సభలు,సమావేశాలను నిషేధిస్తూ జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి.హెచ్.సి.యు. భూములను వేలం వేసే కుట్రలను మానుకోవాలి.ఖమ్మం జిల్లా కేంద్రంగా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి.ఈ సమావేశంలో కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు అజయ్,కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య,ఉపాధ్యక్షులు టి.అనూష,గణేష్,యాదగిరి,సహాయ కార్యదర్శులు శ్రీజ,మల్లేష్,శేఖర్,సాధన,నాయకులు లోకేష్,చారి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

## ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్



నమస్తే హైదరాబాద్ : :గ్రామాల్లో వేసవి కాలం నీటి ఎద్దడి లేకుండా నివారణకు చర్యలు చేపట్టాలని పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ సూచించారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ తాగునీరు, ఉపాధి హామీ పనులు,నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని,గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామాల వారిగా తాగునీరు సమస్యలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈని ఆదేశించారు.అలాగే అన్ని గ్రామాల్లోని నర్సరీలలో జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండాలని,ఖాళీ బాగ్స్ ల్లో నారు లేదా విత్తనాలు వేయాలని,అన్ని నర్సరీలలో 100% మొక్కలు ఉండాలని తెలిపారు.అలాగే అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని,పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు (నీడ, తాగునీరు,మెడికల్ కిట్) ఉండాలని సూచించారు. 80 రోజులకు పైగా పని చేసిన కుటుంబాలకు డిమాండ్ ఇచ్చి వారికి 100 రోజులు పని దినాలు పూర్తి చేయించాలని ఆదేశించారు.ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో 100 శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని,గ్రామాల్లో ఉన్న స్మశాన వాటికలలో నీటి వసతి,విద్యుత్ సదుపాయం ఉండాలని,ఎస్ బి ఎం పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను ఈ నెలాఖరులోగా కట్టించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీవో ప్రశాంత్, వెటర్నరీ డాక్టర్లు రాజు,రాజేష్,మిషన్ భగీరథ ఏఈ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ,గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖమ్మా.. గడి దాటి బయటకు రా..

- ఎంజీఎం గోస పట్టదా..
- పేద రోగులంటే ఇంత చులకనా..
- జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు దద్దమ్మలు..
- వారికి కావాల్సింది ఓట్లు,రాజభోగం మాత్రమే..
- ఎంజీఎం వైపు కన్నెత్తి చూడని వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి..
- రెండో రాజధాని అంటున్న సీఎం.. ఒక్కసారి ఆస్పత్రికి రా..
- ఇది పనికిమాలిన ప్రభుత్వం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- ఎంజీఎం వద్ద మహాధర్నా







నమస్తే హైదరాబాద్ : :స్థానిక మంత్రి కొండా సురేఖమ్మా.. గడి దాటి బయటకు రా.. ఒక్కసారి ఎంజీఎం దుస్థితి చూడు.. ప్రజలు నీకు ఓట్లు వేసింది వారు చావడానికా.. అంటూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.నిన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రి పదవి అందిస్తే నీవు ఒరగబెట్టింది ఏమిటి అంటూ ప్రశ్నించారు.ఎంజీఎం దయనీయస్థితిపై వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం పేరుతో బుధవారం ఎంజీఎం ఆస్పత్రి వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ ఎంజీఎంలో కనీసం వీల్‌చైర్లు, స్ట్రేచర్లు,బెడ్లు,ఆక్సీజన్,2డీ,ఈసీజీ లాంటి మౌలిక వసతులు కూడా లేవని విమర్శించారు.వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నా ఏం లాభం అంటూ మండిపడ్డారు.సీఎం వద్దకు వెళ్లి పేదల ఆస్పత్రి అయిన ఎంజీఎం దుస్థితి వివరించలేని దద్దమమ్మలు అంటూ ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే,మంత్రి అయిన సురేఖ ఒక్కరోజైనా ఆస్పత్రి గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఆమెకు కావాల్సింది ఓట్లు,రాజభోగాలు మాత్రమేనని,ప్రజలు ఏమైనా ఆమెకు పట్టదని, అవసమైతే తప్ప గడి నుంచి బయటకు రారని ఆరోపించారు.

రేవంత్ సర్కార్ అన్నివిధాలా విఫలం..

సీఎం రేవంత్‌రెడ్డి ఓ అసమర్థ సీఎం,ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని రవికుమార్ విమర్శించారు. వరంగల్‌ను రాష్ట్ర రెండో రాజధాని చేస్తానని ఊకదంపుడు ప్రచారం తప్ప చేసిందేమీలేదన్నారు. ఉత్తర తెలంగాణకే పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంలో సమస్యలు తాండవిస్తుంటే ఒక్కసారైనా ఆస్పత్రిని విజిట్ చేశారా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఒక్కసారి ఎంజీఎంకు రా... పేద బిడ్డల ఆక్రందనలు ఏమిటో తెలుస్తాయంటూ హితువు పలికారు.ఇక వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఉన్నాడా అన్న అనుమానం వస్తోందని రవికుమార్ ఎద్దేవా చేశారు. కనీసం ఆయనకు ఎంజీఎం అంటూ ఒకటి ఉందన్న విషయం తెలియనట్టుందని విమర్శించారు.స్థానిక మంత్రులు,ఎమ్మెల్యేలు కమీషన్లు,ఆధిపత్య పోరు తప్ప ఎంజీఎంను బాగు చేయాలన్న సోయి ఏమాత్రం లేదని విమర్శించారు.ఇప్పటికైనా పాలకులు స్పందించాలన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు వెంటనే సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఎంజీఎం సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఏళ్ల నుంచి వెంటాడుతున్న సమస్యలు...

ఏళ్ల నుంచి పాలకుల నిర్లక్ష్యం,అధికారుల పట్టింపులేని తనంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రి అధ్వానస్థితికి చేరిందని,మౌలిక వసతులు కల్పించి ఆస్పత్రిని బతికించాలని రవికుమార్ డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణకు పేదలకు పెద్ద దిక్కుగా,వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఎంజీఎం ఆస్పత్రి.. పాలకుల నిర్లక్ష్య వైఖరితో దయనీయంగా మారిందని మండిపడ్డారు. సరైన వైద్యులు లేక వైద్యం అందని ద్రాక్షగానే మారిందన్నారు.ఏళ్లు గడుస్తున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని రవికుమార్ తప్పుబట్టారు.

ఇన్‌చార్జి సూపరింటిండెంట్‌తోనే కాలం వెళ్ళదీస్తారా

హైదరాబాద్ తర్వాత పెద్ద ఆస్పత్రి అయిన ఎంజీఎంకు ఇంచార్జ్ సూపరింటిండెంట్‌తోనే కాలం వెల్లదీస్తున్నారని,దాంతో వైద్యులు,సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రవికుమార్ ఆరోపించారు.కనీసం సమయపాలన పాటించడం లేదన్నారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది డబ్బుల కోసం రోగులను పీక్కుతుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇవ్వని వారిని దుర్భాషలాడుతూ ఇబ్బంది పెడుతున్నారన్నారు.ఎంజీఎంలో వైద్య పరికరాలు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గంట రవికుమార్ ఆరోపించారు.2డి,ఈసీవో పరీక్షలు కరువయ్యాయన్నారు.సిటీ%-%ఎంజోగ్రామ్,ఆక్సీజన్ ప్లాంట్ యంత్రాలు వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు.ఏఎంసీ,ఆర్‌సీయూ వార్డులో వంద పడకల చొప్పున అదనపు బెడ్లు వేయాలన్నారు.

ఒకే బెడ్డుపై ఇద్దరు ముగ్గురు...

ఎంజీఎంలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్డుపై ఇద్దరుముగ్గురుని పడుకోబెట్టాల్సిన దుస్థితి వచ్చిందని,పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని రవికుమార్ ధ్వజమెత్తారు.ఎక్కడపడితే అక్కడే బయో వ్యర్థాలను పడుస్తున్నారంటూ మండిపడ్డారు.

కంపుకొడుతున్న మరుగుదొడ్లు.. ఊడుతున్న గదుల పెచ్చులు..

ఎంజీఎంలో మరుగుదొడ్లు కంపుకొడుతున్నా ఎవరికీ పట్టడం లేదని రవికుమార్ మండిపడ్డారు.రోగులు నిత్యం ముక్కుమూసుకునే వార్డులో గడపాల్సిన దుస్థితి నెలకొందన్నారు.అంతేకాదు వార్డుల్లో ఫ్లోరింగ్ ఎక్కడికక్కడే తేలిపోయాయని,పైకప్పు నుంచి పెచ్చులు ఊడుతున్నాయని వాపోయారు. ఫ్యాన్లు కూడా పనిచేయకపోవడంతో కొందరు ఇంటినుంచి తెచ్చుకుంటున్నారని వాపోయారు. మంత్రులు,ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి ఉంటే సీఎంపై ఒత్తిడి పెంచి ఎంజీఎంకు భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.తమ స్వార్థం కోసం ఇక్కడి ఎమ్మెల్యేలు,మంత్రులు ఎంజీఎం ప్రయోజనాలను పణంగా పెట్టారంటూ విమర్శించారు.తగిన చర్యలు తీసుకోకుంటే బీజేపీ పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్,కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్,వన్నాల వెంకటరమణ,చాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్,డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,రాష్ట్ర,జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు,రాష్ట్ర,జిల్లా పదాధికారులు,మండల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు,మహిళలు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

## ఎస్సీ వర్గీకరణ,బీసీ కుల గణన బిల్లుల ఆమోదం
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
## హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ





నమస్తే హైదరాబాద్ : :కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని,ఇప్పుడు నిలువెత్తు నిదర్శనం ఇటు బీసీలకు,ఎస్సీలకు సామాజిక న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎస్సీ వర్గీకరణ,బీసీ కుల గణన బిల్లులను అసెంబ్లీలో ఆమోదించడం చాలా ఆనందంగా ఉందని హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు,కార్యకర్తలు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ,బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు, ఎన్నో ఏళ్ల నుంచి బీసీలు కుల గణన విషయంలో మదన పడుతున్న సమయంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి దామోదర రాజ నర్సింహ,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గతంలోనూ కడియం శ్రీహరి ప్రత్యేమైన కీలకపాత్ర పోషించారని, అదే తరహాలో ఇప్పుడు కూడా వారు కీలక పాత్ర పోషించి ఎస్సీ వర్గీకరణ అయ్యేంత వరకు అహర్నిశలు శ్రమించినందుకు వారికి ఎస్సీ సామాజిక వర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో ఎస్సీలు,బీసీలు అరి గోసలు పడ్డారు.బిఆర్ఎస్ అహంకారానికి బలయ్యారని ప్రభుత్వం తరఫున వచ్చే ఫలాలను అందుకోలేకపోయారు.ఉద్యోగ అవకాశాలు లేక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారు.అప్పుడు జరగని సామాజిక న్యాయం ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎస్సీలకు,బీసీలకు సామాజిక న్యాయం జరిగిందని ముందు తరాలకు రేవంత్ రెడ్డి అందించిన గొప్ప వరమని రామకృష్ణ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న, కార్పొరేట్ పోతుల శ్రీమాన్,బీసీ సెల్ అధ్యక్షులు విక్రమ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్,జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్,భాస్కర్,వినయ్ కుమార్,ఎర్ర మహేందర్,కిరణ్,మేరీ,సుకన్య, తాళ్లపెల్లి సుధాకర్,ఈర మహేందర్,గొర్రె మహేందర్, జయరాం,సుజాత,సుగుణ,రఘానీ్స,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం పోరాట ఫలితమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదం

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,స్థానిక ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం




**నమస్తే హైదరాబాద్ :** :జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా,ఉద్యోగ,రాజకీయ,సామాజిక, వ్యాపార,వాణిజ్య రంగాల్లో సమానమైన వాటా దక్కాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గత కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా ఏకమై ఉద్యమాలు,పోరాటాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే జనగణనలో కులగణన చేపట్టి బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చారని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి రాష్ట్రంలో విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేపట్టి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి,ఆమోదింప చేసినందుకు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో బుధవారం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆయన మాటకు కట్టుబడి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మత్తులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లు బిల్లు ప్రవేశపెట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వివక్షతకు గురై, వెనుకబడి పోతున్నారని,జనాభాలో 10 శాతం లేని అగ్రవర్ణ కులాలు అన్ని రంగాలను ఆక్రమించుకొని బీసీలను బానిసలుగా మార్చుతున్న తరుణంలో గత కొన్ని దశాబ్దాలుగా బీసీల హక్కులకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న తరుణంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల కోటాలో,విద్యా, ఉద్యోగ, రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని,ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వంపై జనగణనలో కులగణన జరిగేలా ఒత్తిడి తెచ్చి చట్టసభల్లో రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రాతిపదికల దక్కాలంటే పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బిజెపి,బీఆర్ఎస్ అధినాయకత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్ల యాదవ్,బచ్చు ఆనందం,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, మారగోని రవి,అరెగంటే నాగరాజు,తమ్మేలా శోభరాణి,సులోచన,ప్రమోద,పంజలా మధు గౌడ్, మేర్గు శంకర్,సుమన్ రాజు,నగేష్,అజయ్,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

## సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయ ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఎస్సి వర్గీకరణకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్.నాగరాజులకు కృతజ్ఞతలు





**నమస్తే హైదరాబాద్ :** :ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ, హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల కోసం,దళితుల అభ్యున్నతి కోసం దళితుల సామాజిక న్యాయం కోసం పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం 1955లో తీసుకువచ్చిన సివిల్ రైట్స్ యాక్ట్, భూ సంస్కరణల చట్టం,భూ సీలింగ్ చట్టం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం1989,మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం అనేది చరిత్రలో నిలిచిపోయే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజునే ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం కార్యాచరణ ప్రకటించడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత,కమిట్మెంట్ తోనే మంగళవారం ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు 2025 రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం జరిగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గానికి,ఎమ్మెల్యేలకు,ముఖ్యంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అలాగే పోరాట వీరులుగా నిలబడ్డ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు, యావత్తు మాదిగ జాతికి,అండగా ఉన్న సమాజానికి అంకితం అని తెలిపారు.దళితుల్లో ఎక్కువ భాగంగా ఉన్నది అందులోనూ పేదరికంలో ఉన్నది, వెనకబడిన జాబితాలో ఉన్నది,లబ్ధి పొందాల్సింది మాదిగలు,ఉప కులాలే అని వారికీ వారి వారి జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కడం సంతోషదాయకం అన్నారు.ఎస్సి వర్గీకరణ ద్వారా ఎవరి వాటా వారు పొంది అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదుగుతారని అదేవిధంగా దళిత జాతుల్లో నూతన వెలుగులు నిండుతాయని ఆకాంక్షించారు.రిజర్వేషన్లను పెంచి వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించిన సందర్భంగా ఆ రిజర్వేషన్లను పెంచి మాదిగ,మాదిగ ఉప కులాల జనాభా నిష్పత్తి ప్రకారం వాటాను అందజేయాలని కోరారు.ఎస్సి వర్గీకరణకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకి, అధికార యంత్రాంగానికి,మీడియా విభాగానికి, పోలీస్ వ్యవస్థకు,సంఘాలకు,విద్యార్థి,ఉద్యోగ, మహిళా సంఘాల బాద్యులకు,కళానేతలకు, ప్రజాస్వామిక వాదులకు,మేధావులకు, శ్రేయోభిలాషులైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముల్ల భాస్కర్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సంకినేని దేవేందర్ రావు,గుంటి కుమారస్వామి,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, నాయకులు మరుపట్ల సాయికుమార్,చిన్నాల దేవేందర్,ఎండీ వలిపాష,మైధం బుచ్చిమల్లు మడత రాములు, సూరారపు నిరంజన్, అకులపెల్లి చేరాలు,సంకినేని వెంకటేశ్వర్లు, సత్యనారాయణ,సంకినేని కొమురుమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



**నమస్తే హైదరాబాద్ :** :స్వతంత్ర సమరయోధులు షహిద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా),యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 21, 2025 తేదీ శుక్రవారం రోజున ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో,మార్చి 21, 2025 తేదీ శుక్రవారం రోజున గవర్నమెంట్ హాస్పిటల్ పరకాలలో, హనుమకొండ జిల్లాలో,మార్చి 23, 2025 తేదీన ఆదివారం రోజున ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో ఉదయం. 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ మూడు రక్తదాన శిబిరాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య( ఐ.ఏ.ఎస్) మేడం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావిణ్య మేడం మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో,భారత్ లో 28 రాష్ట్రాలు,6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్, వివిధ స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు,ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి వాలంటరీల సహకారంతో మొత్తం 150 రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాము. 18 - 60 సంవత్సరాల వారు ఆరోగ్యంగా ఉన్న స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105,కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108,బొట్టు కమలాకర్ 9951751796, గజ్జెల సుమన్ 9494804438, అలువాల పృథ్వి 7993997791,ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136,మునిగాల రాంప్రసాద్ 9959966257,ఎస్ కే ముస్తఫా 8639865411, ఊరటి రవికుమార్ 9885795510,మోడం రాజశేఖర్ 9000363432,మండల భూపాల్ 9955004419,అల్లాడి సాయిరామ్ 8008517442 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోగలరు.ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు,సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువాల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్,ఊరటి రవికుమార్,సృజన,జ్యోతి, భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవికుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మండల భూపాల్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ,బీసీ కుల గణన దేశానికే ఆదర్శం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

## సీఎం రేవంత్,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం








నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ,బీసీ కుల గణన దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.బుధవారం పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బీసీ లకు 42% రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు బీసీ కుల గణన చేసి భారతదేశానికి ఆదర్శం నిలిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి బీసీ సామాజిక వర్గానికి చెందిన అందరికీ భవిష్యత్తులో మంచి స్థానం ఉంటుందని ఉండే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 30 సంవత్సరాల పోరాటం ఎస్సీ వర్గీకరణ అనేక విడుతలుగా చేసిన ఉద్యమాలు ఉద్యమ సంఘాల నాయకులకు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలకు పెద్దపిట వేసే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.తమ నాయకుడు శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నిరంతరం బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసమే పని చేస్తున్నారని,ఎస్సీ వర్గాలకు వర్గీకరణ,బీసీ 42% రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో గలమెత్తిన నాయకుడు అని వారికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో అణగారిన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బందెల వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దబ్బెట నర్సయ్య,పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్,ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రతన్ రావు, వంగాల రవీందర్,డీలు నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు రాఘువులు,వంగ సాయికృష్ణ,కొమ్ము రమేష్,పోగుల శంకర్,జిల్లా కనకయ్య,ఎండి సర్వర్,ఎస్ కే మొహమ్మద్ అలీ, అక్బర్ బాషా,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ,బీసీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దూడల మల్లికార్జున స్వామి దేవాలయంలో ముదిరాజ్ సంఘం నేతల పూజలు




నమస్తే హైదరాబాద్ : శ్రీ దూడల మల్లికార్జున స్వామి దేవాలయంలో ముదిరాజ్ సంఘం నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామంలో శ్రీ దూడల మల్లికార్జున స్వామి దేవాలయంలో ధ్వజ స్థంభ ప్రతిష్ట సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ దూడల మల్లన్నను కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ సొసైటీ చీఫ్ ప్రమోటర్ అధ్యక్షులు చొప్పరి సోమన్న ముదిరాజ్,వరంగల్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ అల్లాడి నరసయ్య ముదిరాజ్, పర్వతగిరి మండల అధ్యక్షులు రావుల రాజు ముదిరాజ్,మండల యువత అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్,మండల కోశాధికారి పులుగుజ్జ రాజు ముదిరాజ్,చిరుత దర్గయ్య,స్థానిక ముదిరాజ్ కుల సభ్యులు,నాయకులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి సోమేశ్వర్ రావుకి ఘన నివాళులు

### సంతాపం వ్యక్తం చేసిన టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని,మాజీ ఎంపిటిసిల బృందం




నమస్తే హైదరాబాద్ : :ఐనవోలు మండలం పంతిని గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పంతిని మాజీ ఎంపిటిసి బోయినపల్లి సోమేశ్వర్ రావు పార్థివ దేహాన్ని బుధవారం పలువురు నాయకులు సందర్శించి ఘన నివాళులు అర్పించారు.బుధవారం వర్ధన్నపెట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,టీపీసీసీ లీగల్ సెల్ వైఎస్ చైర్మెన్ నిమ్మాని శేఖర్ రావు,మాజీ జడ్పి వైస్ చైర్మన్ శ్రీరాములు,మాజీ వైస్ ఎంపిపి తంపుల మోహన్,మాజీ జెడ్పి కో ఆప్షన్ మెంబర్ ఉస్మాన్ అలీ,మాజీ ఎంపీటీసీలు పోలేపల్లి సరిత శంకర్ రెడ్డి, కొత్తూరి కల్పనమధుకర్,అరుణ సదానందం,మౌనిక దేవేందర్,అనుషా అనిల్,లతో కూడిన మాజీ ఎంపిటిసిల బృందం సోమేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బండి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సమ్మెట రాజు,జన్ను బిక్షపతి, దుప్పెల్లి కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం హర్షణీయం

## కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ






నమస్తే హైదరాబాద్ : :బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదించి చట్టబద్ధత కల్పించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. బుధవారం వరంగల్ కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలనుసారం తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు చారిత్రాత్మక బిల్లులు,బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించినందుకు జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు తోపాటు,బీసీ రిజర్వేషన్ ను ఆమోదింపజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇది చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టం అని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ సూచనల మేరకు బిల్లును శాసనసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు.బిల్లును ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మంత్రి వర్గం అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్,బస్వరాజు శిరీష శ్రీమాన్,మాజీ కార్పొరేటర్లు జన్ను అరుణ్,దుపం సంపత్,దామెర సర్వేషం,బిల్ల శ్రీకాంత్,జన్ను రవి, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుసుమ వరుణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటల రాజు,కరాటే ప్రభాకర్, జెంజిరాల వేణు,గోదాటి అనిల్,అందే సునీల్,గజ్జెల లింగమూర్తి,బోలుగొడ్డు శ్రీనివాస్,జన్ను శ్యామ్, భైరబోయిన చంద్రమౌళి,బైరి రామేశ్వర్,ఉమేందర్, ఎండీ మస్తాన్,ఎండీ ఇమ్రాన్,రాచర్ల శ్రీనివాస్,రామ యాదగిరి,తోట బాలరాజు,రాముల బాబు, చిరంజీవి,సుదర్శన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాం:

తెలంగాణ అసెంబ్లీలో ఈ రోజు(బుధవారం) రాష్ట్ర బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చామని ఈ సందర్భంగా భట్టి తెలిపారు. తమని నమ్మి అధికారం కట్టబెట్టిన ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ స్పూర్తితోనే ప్రజా పాలన కొనసాగిస్తామన్నారు. దేశానికి తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారం. కొంతమంది అబద్ధాలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అబద్ధాలను తిప్పికొడుతూ.. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉందని భట్టి వెల్లడించారు. అయితే ఈ బడ్జెట్‌లో ఆధునిక వ్యవసాయ విధానాలను ప్రోత్సహించేలా కేటాయింపులు, మెడికల్ కాలేజీల నిర్మాణానికి భారీగా కేటాయింపులు ఉన్నాయి. అలాగే మూసీ ప్రాజెక్ట్ కోసం కూడా నిధులు కేటాయించారు. సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా కేటాయింపులు ఉండనున్నాయి. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూనే.. వ్యవసాయం, ఆరు గ్యారంటీలు, ట్రిపులార్, ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణతో పాటు మూసీ పునరుజ్జీవానికి అవసరమైన నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించనున్నట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మిగిలిపోయిన పథకాలను పట్టాలెక్కించాలని భావిస్తోంది ప్రభుత్వం. అందులోభాగంగానే%ొా% బడ్జెట్ ను రూపొందించినట్లు తెలుస్తోంది.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

హైదరాబాద్, మార్చి 19: తెలంగాణ శాసనసభలో రాష్ట్ర బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం (మార్చి 19) ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన తర్వాత ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ఇది. ఇందులో విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగానూ రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను మంత్రి భట్టి విక్రమర్క సభకు సమర్పించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో మంత్రి భట్టి పేర్కొన్నారు. అలాగే జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ మొదలైందని వెల్లడించారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..